ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 24.07.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పేపర్ లీకేజీ ఘటన అనంతరం వేగవంతమైన చర్యలు, ముందస్తు పరీక్షల నిర్వహణపై ప్రధాని నరేంద్ర మోదీ సమీక్ష నిర్వహించారు.

2. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఔటర్ రింగ్ రోడ్ వద్ద ప్రభుత్వ భూములను కేటాయించాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు .

3. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లింపుల విషయంలో ఆలస్యం చేస్తున్నారంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు విమర్శించారు.

4. ఢిల్లీలో ఆందోళన చేస్తున్న యువతకు మద్దతుగా.. ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన నిరసనలకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే . తారక రామారావు నాయకత్వం వహించారు.

5. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ పై అసత్య ప్రచారాలు చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు.

---

**pm**

పేపర్ లీకేజీ ఘటన జరిగిన గత రెండున్నర నెలల కాలంలో అనేక కీలక చర్యలు తీసుకున్నామని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు వెల్లడించారు. నిన్న రాత్రి ప్రసారమైన ఒక వీడియో

సందేశంలో ప్రధాని మాట్లాడుతూ... విద్యార్థులు తమ విద్యాసంవత్సరాన్ని కోల్పోకుండా చూసుకోవడం కోసం , సాధ్యమైనంత త్వరగా పరీక్షలను నిర్వహించడమే ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని చెప్పారు.

పేపర్ లీకేజీలు చిన్న విషయమేమీ కాదని , ఇవి లక్షలాది మంది విద్యార్థులకు , వారి తల్లిదండ్రులకు ఎంతో వేదన కలిగిస్తాయని ఆయన అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు సంబంధించి తగిన ప్రతిపాదనలను తయారు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించినట్లు ప్రధాని తెలిపారు. ఆయా శాఖలు రాత్రంతా శ్రమించి నిన్న అర్ధరాత్రి నాటికి ముసాయిదాను తనకు సమర్పించాయని చెప్పారు. సోమవారం నుంచి పార్లమెంట్ రెండో వారపు సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో, ఈ బిల్లును ఉభయ సభల్లో వీలైనంత త్వరగా ఆమోదింపజేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

డెస్క్

CM-REVIEW

హైదరాబాద్ Outer Ring Road లోపల ఉన్న నివాస ప్రాంతాల్లోని ఖాళీ ప్రభుత్వ స్థలాలను గుర్తించి,నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం మాట్లాడారు. హైదరాబాద్ CURE కింద గృహనిర్మాణాలకు అనువైన స్థలాలను సేకరించాలని సూచించారు. మొదటి విడతలో 17 నియోజకవర్గాల పరిధిలో 7,680 ఫ్లాట్లను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో యూనిట్ నిర్మాణం రూ. 11 లక్షలు కాగా , ప్రభుత్వం రూ. 5 లక్షల స్థల వ్యయాన్ని, రూ. 6 లక్షల లబ్ధిదారుడి వాటాను భరిస్తుందని సీఎం పేర్కొన్నారు.

పీటీసీ హైదరాబాద్

**HARISH RAO**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కేవలం 12 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తు , 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని అసత్య ప్రచారాలు చేస్తోందని మాజీ మంత్రి , బిఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు ఆరోపించారు. ఆలేరు నియోజకవర్గంలోని సోలేపేట సబ్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యుత్ కోతలు , తాగునీటి ఎద్దడిపై ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. థర్మల్ పవర్ ప్లాంట్ల నిలిపివేత వల్ల కరెంట్ , నీటి సరఫరా దెబ్బతిన్నాయని తెలిపారు. నిలిచిపోయిన మిషన్ భగీరథ , రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

డెస్క్

RAMCHANDER RAO

తెలంగాణలో రూ. 20 లక్షల మందికి పైగా ఉన్న SC, ST, బీసీ, EBC విద్యార్థులకు సంబంధించిన రూ. 2,000 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థుల సర్టిఫికెట్లను కళాశాలలు నిలిపివేస్తున్నాయని , దీనివల్ల వారు ఉన్నత విద్యకు , ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

డెస్క్

**బండి సంజయ్**

కాంగ్రెస్ , బిఆర్ఎస్ లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారుకేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ . ఇవాల నాంపల్లి బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీక్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ,

తల్లిదండ్రుల భావోద్వేగాలతో ముడిపడి ఉన్నదన్నారు.ఈ విషయంలో అందరికంటే ఎక్కువగా ప్రధాని మోదీ బాధపడుతున్నారని చెప్పారు. నిందితులకు కఠిన శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశామని , సీబీఐ ఇప్పటికే 11 మంది ఫ్యాకల్టీ సహా 17 మందిని అరెస్ట్ చేసిందని తెలిపారు. విద్యార్థుల ఆందోళనలను అర్థం చేసుకున్నామని , విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ క్షమాపణ చెప్పారని , విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా 40 రోజుల్లోనే పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించామని పేర్కొన్నారు. అయితే విద్యార్థుల ముసుగులో కమ్యూనల్ , కమ్యూనిస్ట్ శక్తులు ఢిల్లీలో అరాచకాలు సృష్టించి పార్లమెంట్‌పై దాడికి కుట్ర చేశాయని బండి సంజయ్ మండిపడ్డారు. దేశ వ్యతిరేక నినాదాలు చేస్తూ , పోలీసులు, జర్నలిస్టులు మహిళా జర్నలిస్టులపై దాడులు చేస్తూ వారు అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపించారు. అనంతరం గతంలో UPA హయాంలో 72 సార్లు పేపర్ లీక్ అయింది. మరి ఆ రోజు మన్మోహన్ సింగ్ రాజీనామా ఎవరైనా రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. ఇక తెలంగాణలో KCR పాలనలో అనేక సార్లు అనేక పరిక్ష పత్రాలు లీక్ అయ్యాయి అని విమర్శలు చేశారు. పార్లమెంట్‌లో చర్చిస్తే వాస్తవాలు బయటకొస్తాయి కాబట్టి చర్చకు రండి అని ప్రభుత్వం కోరితే , విపక్షాలు చర్చ జరిపే పరిస్థితిలో లేకుండా చేస్తున్నాయి అని చెప్పుకొచ్చారు .

పీటీసీ హైదరాబాద్

**KTR**

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ, ఢిల్లీలోని ఇందిరా పార్క్ వద్ద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు నేతృత్వంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. పేపర్ లీకేజీలపై ప్రధాని నరేంద్ర మోదీ , తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీరును తప్పుపట్టారు. విద్యార్థులపై పెట్టిన పోలీసు కేసులను వెంటనే

ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పోరాటానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని కే తారక రామారావు స్పష్టం చేశారు.

డెస్క్

JUPALLY-SIR

కొల్లాపూర్లో జరుగుతున్న సమగ్ర ఓటర్ల సవరణ ( SIR) ప్రక్రియను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు పరిశీలించారు.. అర్హులైన ఏ ఒక్క ఓటర్ పేరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూసుకోవాలని బిఎల్ఓలు ( BLO), కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. స్థానికంగా అందుబాటులో లేని ఓటర్లను ఫోన్ ద్వారా సంప్రదించి, యాప్ ద్వారా వారి దరఖాస్తులు పూర్తయ్యేలా చూడాలని సూచించారు.

PTC నాగర్ కర్నూల్

**SIR**

ఆసిఫాబాద్ జిల్లాలో ఓటర్ల సంక్షిప్త సవరణ ( SIR) ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే, ఆదిలాబాద్ పార్లమెంట్ ఎస్.ఐ.ఆర్ (SIR) ఇన్-ఛార్జ్ ఆరెపల్లి మోహన్ పిలుపునిచ్చారు. డిసిసి అధ్యక్షుడు సుగుణ నాయకత్వంలో జైనూర్, ఆసిఫాబాద్ మండలాల్లో జరుగుతున్న SIR ప్రక్రియను ఆయన పరిశీలించారు. క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పర్యవేక్షిస్తూ , ఎటువంటి తప్పులు దొర్లకుండా చూసుకోవాలని, అర్హులైన పౌరులు సమయానికి దరఖాస్తు చేసుకునేలా సహాయపడాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

పిటిసి, ఆసిఫాబాద్

నల్గొండ

ఎల్ నినో ప్రభావం దృష్ట్యా నీటి కొరత , భూగర్భ జలాలు తగ్గిపోతున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుని రైతులు పంటల మార్పిడి పద్ధతులను పాటించాలని నల్గొండ మండల ప్రత్యేక అధికారి , పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.వి. రమేష్ సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని , వరి సాగును తగ్గించి కంది , మినుము, పెసలు, నువ్వులు, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను వేయాలని రైతులను కోరారు. అలాగే వర్షపు నీటిని నిల్వ చేసుకోవడానికి ఇంకుడు గుంతలు , ఫార్మ్ పాండ్స్ నిర్మించుకోవాలని ఆయన ప్రోత్సహించారు.

పీటీసీ నల్లగొండ

**యాదాద్రి**

యాదాద్రి భువనగిరి జిల్లా రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్‌లో ప్రవేశాలకు సంబంధించిన ఎంపికల తేదీలను జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ జినుకాల శ్యామ్ సుందర్ వెల్లడించారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ( SATG) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఎంపికలు ఈ నెల 27, 28 తేదీల్లో హనుమకొండలోని JN స్టేడియంలో జరుగుతాయని తెలిపారు.అర్హులైన బాలురు , బాలికలు అథ్లెటిక్స్ , హ్యాండ్‌బాల్, రెజ్లింగ్, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్ పోటీలలో పాల్గొనవచ్చు. ఆసక్తి ఉన్నవారు ఒరిజినల్ సర్టిఫికెట్లు , జిరాక్స్ ప్రతులు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరై ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

పీటీసీ, యాదాద్రి భువనగిరి

GOSHALA

బైరామల్‌గూడలోని హనుమాన్ గోశాలను బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హిందూ ధర్మం , భారతీయ సంస్కృతిలో ఆవులకు విశిష్ట స్థానం ఉందన్నారు. రాష్ట్రంలో పశువధ నిరోధక చట్టాలను కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశువుల అక్రమ

రవాణా, వధను అడ్డుకోవడంలో ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు.

డెస్క్

**మహేష్ కుమార్ గౌడ్**

నల్ల చొక్కాలు ధరించి బిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ నిరసన వ్యక్తంచేయడం హాస్యాస్పదంగా ఉందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. గతంలో జరిగిన పేపర్ లీకేజీల వల్ల ఎంతోమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడానికి కారణమైన బిఆర్ఎస్, ముందుగా విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయం కోసం డ్రామాలు ఆడవద్దని కేటీఆర్‌కు సూచించారు.

డెస్క్

**KOMATIREDDY**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి రోడ్లు , భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసంపూర్తిగా ఉన్న మోత్కూర్-రాజన్నగూడెం రహదారి పనులను తనిఖీ చేశారు. నిర్మాణం ఆలస్యం కావడం వల్ల జరుగుతున్న ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు , అధికారుల నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. పొడి వాతావరణాన్ని సద్వినియోగం చేసుకుని రోలింగ్ , బీటీ రోడ్డు పనులను వేగవంతం చేయాలని, రెండు నెలల వ్యవధిలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

పీటీసీ యాదాద్రి భువనగిరి

**బీసీ స్కిల్ డెవలప్‌మెంట్**

తెలంగాణ బీసీ ఎంప్లాయబిలిటీ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ సెంటర్ , అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర కేటగిరీల అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను కోరుతోంది. గ్రూప్- I నుండి 4 , బ్యాంకింగ్, SSC, రెట్, పోలీస్ నియామక పోటీ పరీక్షల కోసం రాష్ట్రంలోని 12 తెలంగాణ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా 125 రోజుల ఉచిత ఫౌండేషన్ కోచింగ్ ప్రోగ్రామ్‌ను అందించనున్నారు.నిర్ణీత వార్షిక కుటుంబ ఆదాయ పరిమితిని కలిగిన గ్రాడ్యుయేట్లు www.tgbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా జూలై 25 నుం చి ఆగస్టు 14 , 2026 మధ్య ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపిక చేసిన అభ్యర్థులకు హాజరు ఆధారంగా నెలకు వెయ్యి రూపాయలు స్టైపెండ్ లభిస్తుంది.